# చిన్న పరిశ్రమలు - పెద్ద కథలు

డాక్టర్ సోమరాజు సుశీల

ఎంత ప్రయత్నం చేసినా కళ్ళు విడటల్లేదు. ఆ మసక మెలుకువలో రోజంతా చేయాల్సిన పనులు , వెళ్ళాల్సిన ఫంక్షన్లు దోమల్లా కుడుతున్నాయి. పెద్ద పట్టించుకోకుండా గట్టి ముసుగు పెట్టే ప్రయత్నంలో ఉండగా ఈయన గొంతు వినిపించింది

"పెన్నేదీ? దాని ప్లేసులో అది లేకుండా ఎక్కడికెళ్ళిందీ?"

"టీ తాగడానికెళ్ళిందేమో! కాసేపట్లో వచ్చేస్తుంది. అయినా తెల్లారకట్ల మీకు పెన్నుతో ఏం పని?"

"రాత్రంతా కన్నార్పకుండా హాలీవుడ్ సినిమాలు చూస్తే నీకు 8.30 తెల్లారకట్లలాగా వుంటుంది. ఇంతకీ పెన్నెక్కడుందీ? పెన్నుటీ ఎందుకు తాగుతుందీ ఇంకు తాగుతుంది గానీ."

"అయ్యో! అప్పుడే తెల్లారి పోయిందా! టి.ఎన్.టి సినిమాలు చూస్తుంటే ఎంచక్కా చిన్నపుడు మా నాన్నా నేనూ లీలా మహల్లో చిప్సు తింటూ రెండో ఆట చూస్తున్నట్లుంది. పాపం మా నాన్న ఎంత మంచివారో!"

"పోన్లే నయం. మా అదృష్టం కొద్దీ నీకు సినిమాలన్నీ మీ నాన్నగారితో చూసినట్లుంటాయి. హాలీవుడ్ హీరోలందరూ మీ నాన్నగారిలా వుంటారు. పెన్ను!"

"పెన్ను కనపడక పోతే టి.వి. పక్కన పెన్సిల్ ఉంటుంది చూడండి. మళ్ళీ అదక్కడెందుకుందని మొదలెట్టకండి! 'సండే సందడి' పజిల్ రాస్తూ అక్కడ పెట్టాను. ఇంతకీ మీకు పెన్నెందుకు?"

"నిన్న నీకు చెప్పలే సాయంత్రం! ఎడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వాలని! పెన్సిలుతో రాస్తే తీసుకుంటాడా?"

"ఆ! డబ్బిస్తే బలపంతో రాసినా తీసుకుంటాడు. ఏవిటి ఎడ్వర్టైజ్‌మెంటు ఇంత హడావిడిగా? తక్కువ వడ్డీకి ఎవడైనా అప్పిస్తాడేమేననా?"- నెమ్మదిగా ఇక లేస్తున్నా.

గబగబా ఆ కాయితం మీద ఏదో బరికి కళ్ళజోడు నా ముఖానికి తగిలించి చేతిలో ఆ పేపరు పెట్టి హాల్లోకి వెళ్ళి పోయారు. ఇంత అర్జెంటుగా ఈయనకి ఏం కావాల్సి వచ్చింది చెప్మా!' అని తీసి చదివా!

## పావురాలకథ

"ప్రియమైన గౌరవ నీయులైన మా బంధుమిత్రులకు! మీ ఇంట జరగబోవు వివాహములు, జన్మదినములు, పేరంటములు, పూజలు, వ్రతములు, వీడ్కోళ్లు, విందులు మొదలగు అన్ని శుభ కార్యములకు మా ఇరువురి ఆశీస్సులు, శుభాకాంక్షలు, అభినందనలు ఎల్లవుడూ వుంటాయి. పనులు మరియు వయోభారం వల్ల మేము స్వయంగా పాల్గొనే పరిస్థితులు లేనందున మమ్ములను ఆహ్వానించి మీ/మా విలువైన సమయం వృథా చేయవలదని నా ప్రార్ధన. ఇట్లు భవదీయులు...."

ఒక్క దెబ్బతో నా నిద్ర పటాపంచలయిపోయింది. ఈ మనిషికి ఒక్క వూటలో ఏమయింది? నిన్న కూడా మామూలుగానే వున్నారు. ఈ వయసుకే మతి పోతుందా!

"ఆ చదివిన పేపరు చాలుగానీ పక్కన పెట్టండి. ఏవిటీ పిచ్చి రాతలు? మన ముప్ఫయ్యేళ్ళ సంసారంలో ఒక్కసారయినా మీరేదయినా పండక్కిగానీ పెళ్ళికి గానీ వచ్చారా నాతో? పోనీ నేనెప్పుడైనా మిమ్మల్ని రమ్మని బలవంతం చేశానా? అసలా మాటకొస్తే ఈ మధ్య ఎవరూ మీరు రాలేదేమని కూడా అడగట్లేదు తెలుసా?"

"ఎలా అడుగుతారు? ఎక్కడైనా తోరణం కట్టడం ఆలస్యం. నువ్వెళ్ళి పోయి అనృత దోషం అంటకుండా 'మా ఆయన ఎక్కడికీ రారండీ. ఆ చేసే మర్యాదేదో నాకే చెయ్యండీ' అని చెప్పుంటే. ఇవేళ ఎలాగైనా పేపరు కిచ్చెయ్యి."

"మీరు రానవ్వడు నే వెడితే మీకేమిటి అభ్యంతరం? ఇష్టం లేకపోతే మానేస్తా. అంతేగానీ ఈ తిక్క రాతలేవిటి? మమ్మల్నెవరూ పిలవకండని!"

"నా కారణాలు నాకుంటాయి. చెప్తే నీకెలాగూ అర్థం కాదు. వినే అలవాటు అసలు లేదు. పెళ్ళి పిలుపులని పేరెట్టుకొని ఆదివారం తెల్లారకట్టో, మిట్టమధ్యాహ్నామో, రాత్రి పదకొండింటికో పదిమంది రావడం. పదిహేనేళ్ళ క్రితం కట్టిన ఇంటిని పట్టుకుని 'భలేగా కట్టారే ఇల్లు. ఏ మాత్రం అయిందేమిటి?' అని వెధవ ప్రశ్నలూ. జీవితంలో రెండు మూడు సార్లు కూడా కలవని వాళ్ళందరి పెళ్ళిళ్ళకి నువ్వు తయారవడం. పిలవక పోతే బాగుండదని వాళ్ళు పిలవడం. పిలిచాక వెళ్ళక పోతే బాగుండదని నువ్వు అన్ని పనులూ మానుకుని వెళ్ళిపోవడం. అసలు జనాలకి మతులు పోతున్నాయి. ఉన్నవాడైనా లేనివాడైనా పెళ్ళో మరోటో పేరు చెప్పుకుని వందల కొద్దీ మనుషుల్ని పోగెయ్యడం. చిప్ప భోజనాలకి లక్షలు తగల పెట్టడం! ఇంతకీ నువ్వు పేపరు కిస్తావా? ఇవ్వవా? రాజు కిమ్మంటావా?"


"మీరు రాసిన మేటరుకి పదిహేను వందలవుతుంది. కనీసం నాలుగు సార్లయినా వెయ్యాలి. నాలుగు పేపర్లలో అయినా వెయ్యాలి. అంటే కొన్ని వేలవుతుంది. నా దగ్గరంత డబ్బు లేదు తగలెయ్యడానికి."

"టైం మాత్రం వుంది! నాక్కోవం తెప్పించకు. అదివారం 'ఆంధ్రజ్యోతి'లో వెయ్యి. ప్రస్తుతానికి సరిపోతుంది. తర్వాత చూద్దాం."

"సర్లెండి."

"ఏవిటి సర్లెండి! జాగ్రత్త!"

ఆలోచనలో పడ్డా. గడిచిన మూడు రోజులనుంచీ హైదరాబాదులో నిర్విరామంగా జరుగుతున్న పెళ్ళిళ్ళలో ఏ ఒక్కటీ వదలకుండా



ఆఫీసుకి ఎగనామం పెట్టి హాజరయ్యానని ఈ సార్‌కి కోపం వచ్చినట్లుంది. నేను మాత్రం ఛస్తానా? ఏదైనా ఫంక్షన్‌కి పిలిస్తే వెళ్ళక పోడానికి ఎక్స్‌ప్లనేషన్లిచ్చుకోడం కన్నా వెళ్ళి రావడమే నాకు సులువనిపిస్తుంది.

వెళ్ళాక ఎలాగూ ఎవరూ పట్టించుకోరు. కానీ 'వాళ్ళు రాలేదా? వీళ్ళని తీసుకురాలేదా?' అని అడుగుతారు. మర్యాదలన్నీ కాటరింగు వాడు చెయ్యాల్సిందే. కిలో బరువున్న ప్లేట్లు మోసీ మోసీ నా చేతులూ, బిరియానీ పచ్చి ఉల్లిపాయలు తినీ తినీ నా నోరూ చచ్చుబడి పోయాయి. ఈయనక్కోపం వచ్చిందంటే పాపం ఆయన తప్పేమీ లేదు. నాకే విసుగొస్తోందంటే నిజంగానే పరిస్థితులంత దారుణంగానే వున్నాయి. ఈయనతో పొద్దున్నే తగవు పెట్టుకుంటే జరగదు. అట్నించి నరుక్కు రావలసిందే.

"ఈ వేళొక్క రోజు మాట్లాడకండి. మొత్తం అయిదు చోట్లకి వెళ్లాలి. రెండు వడుగులు, ఒక పెళ్ళి, ఒక రిసెప్షను, ఒక సత్యనారాయణ వ్రతం. రేవు పొద్దుటినించి సాయంత్రం దాకా ఫ్యాక్టరీలోనే ఉంటా! ఎక్కడికీ కదలను. సరేనా!"

"సరే! ఈ ఎడ్వర్టైజ్‌మెంట్ మాత్రం ఇచ్చేసిరా! మర్చిపోయావంటే మళ్ళీ వెళ్ళాల్సొస్తుంది"

పిచ్చి బ్రాహ్మడు. రేపట్నించి వెళ్ళనంటే సంతోష పడ్డారు. ఈ వేళే ఆఖరి ముహూర్తం. ఎల్లుండినించీ మామూలే. మళ్లీ కొన్నాళ్ళు పని చేసుకోవచ్చు. అన్నీ ఈయన కెందుకు చెప్పడం! అయినా నాకు తెలియకడుగుతాను. ఫ్యాక్టరీలో వుంటేనే పని చేసినట్లా? అందరం అక్కడే పడుంటే బయట పనులెవ్వరు చేస్తారు. అర్థం చేసుకోరూ!

పదిన్నరకే ముహూర్తం. కాచిగూడా వరకూ పోవాలి. స్నానం చేసొచ్చి ఓ మాదిరి పట్టు చీర కట్టి తయారవుతున్నా. అత్తయ్యగారొచ్చి "అమ్మాయ్! మరువం వేసి కట్టనా, కనకాంబరాలేసి కట్టనా?"

"ఏవిటి కట్టేది?"

"చామంతి వూలు! నువ్వు పెళ్లి కెడుతున్నావుగా!"

"చాల్లెండి. చామంతి వూలొక్కటే తక్కువ నా సింగారానికి. ఫోన్లే వయినా వచ్చాయా?"


"నువ్వు వూజలో వుండగా పావని ఫోన్ చేసింది."

"ఏమిటట? నిన్ననేగా మాట్లాడాను!"

"నిన్ను పదిన్నరకల్లా ఆఫీసు కొచ్చేయమంది."

"ఏ ఆఫీసు? హైదారాబాద్‌లో ఎన్ని వందల ఆఫీసులున్నాయి! మళ్ళా చేయమనలేక పోయారా. పెళ్ళి కెళ్ళాలని చెప్పలేదూ?"

"తను వకీలు దగ్గరకెళ్ళి అట్నించి అటే అబిడ్స్ వచ్చేస్తానంది. ఎం.డి.గారు పదకొండు వరకే వుంటారుట. నిన్ను అర్జెంటుగా ఎన్ని పనులున్నా మానుకుని రమ్మంది. నీకన్ని వివరాలూ తెలుసునంది. వీలుంటే మీతోటి




వాళ్ళ నెవర్నయినా ఇద్దరాడవాళ్ళని తీసుకు రమ్మంది."

పొద్దున్నే ఈయన గొడవ పెట్టి నప్పుడే అనుకున్నా- ఇలాంటి పనులేవో తగుల్తాయని. అయినా ఇప్పటికిప్పు డిద్దరాడ వాళ్ళంటే ఎక్కడ దొరుకుతారు?'

"పోనీ! నేను పనికొస్తానా?"

"మీరొకరు! అన్నిటికీ తయారవుతారు. ఇదే మైనా పెళ్ళికెళ్లడం అనుకున్నారా? అప్పుడే తొమ్మి దిన్నరయి పోతోంది. నే పోతున్నా! భోజనం ఈయన కొక్కరికే పంపండి. నేనొచ్చే సరికి సాయంత్రం అవచ్చు. నా కోసం అన్నం వండానని సాయంత్రానికి చద్దన్నం వుంచకండి. వింటున్నారా?"

"ఆ! ఎవరి మీద యుద్ధం. నీకు వూళ్లో వాళ్ళ ఊసులెందుకు? నీకక్కరలేని విషయాలు లేవు. మళ్ళీ వాడేమంటాడో."

"వాడూ అనడు, వీడూ అనడు. అన్నీ మీరు చెప్తేనేగా తెలిసేది. పెళ్ళి కెళ్ళాననుకుంటార్లే. మీరుగానీ చెప్తే వూరుకోను. పోతున్నా!"

"శుభం! వెళ్లిరా."

చీర మార్చేసి, హడావిడిగా బయలుదేరి కరెక్టు టైముకే ఆఫీసు చేరుకున్నా. దారిలో కామేశ్వరి గారినీ వాళ్ళ పక్కింటి వాటా ఆవిడ రిటైర్డు టీచరు గారినీ ఎక్కించుకొచ్చా. సైన్సు చదువుకున్నానన్న మాటే గానీ నాకు మూఢ నమ్మకా లెక్కువ! ముగ్గురం వెడితే పనవదేమోనని భయం! అందుకే బతిమాలి ఆవిడని కూడా తీసుకొచ్చా, కూడా వుంటే చాలు మాట్లాడక్కర లేదని ధైర్యం చెప్పి.

కామేశ్వరిగారు బయాలజీలో ఎమ్మెస్సీ చేసింది. ఏదో కొత్తది కనిపెట్టానని చెప్పి వాళ్ళాయిన ప్రాణం తీసి నాలుగు లక్షలు పెట్టి యూనిట్ పెట్టింది. కాని ఏడాది తిరక్కుండానే విషయం తన వల్ల కాదని గ్రహించుకుని వెంటనే యూనిట్ మూసేసి అదో ఇదో అమ్మేసి అప్పు తీర్చేసుకుంది. అయన పెద్ద లాబ్స్‌లో జాయింటు డైరెక్టరుగా చేసి రిటైరయ్యారు. ఎప్పుడూ పుస్తకాల మధ్యలో వుంటారు. ఈవిడ కేమో ఇంట్లో క్షణం కాలు నిలవదు. చదువు కున్నదన్నమాటే గాని కబుర్లు మొదలు పెడితే తలా తోకా వుండదు. ఇలాంటి మీటింగులకి బాగా పనికి వస్తుంది. తెల్లవారుతూనే నాలుగు గ్లాసుల బియ్యం- అన్నం వండేసి పెద్ద గిన్నెడు సాంబారు చేసేసి బల్లమీద పెట్టేస్తుంది. ఆ సాంబార్లోనే వెయ్యి దలుచుకున్న కూరలన్నీ చామదుంపలయినా కాకర కాయలైనా సరే వేసేసి మల్టీనేషనలంత స్ట్రాంగుగా చేస్తుంది.

మళ్ళీ తెల్లవారే వంటింట్లోకి వెళ్ళడం. ఇంక ఆ సాంబారు బల్లమీద పెట్టేసిందంటే బయటకి వెళ్ళడానికి రెడీ అన్నమాట. ఊళ్ళో ఏ మీటింగులయినా, వర్కుషాపులయినా, ధర్నాలయినా, నిరాహార దీక్షలయినా, ఆవిడ తయారే. 'నా వల్ల కాదు, నాకు ఓపిక లేదు' అనే మాట ఇప్పటి వరకు ఆవిడ నోటమ్మట నుంచి నేను వినలే. అరవయ్యేళ్ళ వయసులో ప్రతి ఇష్యూకి టీనేజర్సుకన్నా ఎక్కువ రెస్పాండవుతుంది. ఇందాక ఫోన్లో 'ఇట్లా పావనిగారి యూనిట్టుకి బలవంతంగా కార్పొరేషన్ వాళ్లు తాళాలేసేశారు. మనం నలుగురం వెళ్ళి ఎం.డి. గారి నడుగుదాం వస్తారా' అంటే ఆ మాత్రం సాటి వాళ్ళకి సాయం చెయ్యకపోతే ఎలా అని పక్కింటావిడని కూడా తీసుకు చక్కా వచ్చింది. ముగ్గురం కూచుని కబుర్లు చెప్ప కుంటుంటే పావని వచ్చింది. మనిషి మహా టెన్షనులో వుంది. మరి లాయరేమన్నారో!

పావనితో నాకు పదేళ్ళ పరిచయం. అప్పటికే స్కూటర్ యాక్సిడెంట్‌లో వాళ్ళాయిన పోతే ఇద్దరు మగ పిల్లల్ని పెంచుకొస్తోంది. తనకున్న డబ్బులు, ఆయన పోయినప్పుడు వచ్చిన కాంపెన్సేషను సొమ్ము అంతా మదుపు పెట్టి చిన్న యూనిట్ పెట్టుకుంది. అందులో కాయితం ట్రేలు, పాకేజింగు పేపరు తయారు చేసే వారు. ఆ రోజుల్లో ఇండస్ట్రీలు పెట్టమని ప్రభుత్వం చాలా ప్రోత్సహించేది. ఈవిడది ముక్కుకు సూటిగా పోయే స్వభావం. కష్టపడి పని చేస్తుంది కానీ సరి అయిన సలహా లిచ్చే వాళ్ళు లేక కొంతా, అనుభవం లేక కొంతా మొదట్లోనే కొన్ని పొరబాట్లు చేసింది. ఇంక ఆ తర్వాత ఎంత ప్రయత్నించినా ఎన్ని కష్టాలు పడ్డా ఆ ఊబిలోంచి బయటపడ లేక పోతోంది.

"ఎందుకు పావనీ అంత కంగారు పడతారు! ఎం.డి.గారిని రిక్వెస్టు చేద్దాం. అంతగా కుదరకపోతే కోర్టుకెడదాం! "

"లేదండీ. అదే ఇప్పుడు లాయరు గారిని కనుక్కుని వస్తున్నా. మూడు ఇన్‌స్టాల్ మెంట్స్ కన్నా ఎక్కువ బాకీ వుంటే వీళ్ళకి యూనిట్ లాక్ చేసి ఆక్షను చేసే అధికారం వుందట. కోర్టు పర్మిషను కూడా అక్కర్లేదుట."

ఇంతలోకి మాకు పిలుపు వచ్చింది. టీచరు గారు కొంప ముంచరు గదా! ఆవిడ క్లాసులో కెళ్ళినంత ధైర్యంగా లోపలి కొచ్చేసింది. వలు



గురం కూచో గానే ఆయన పాపం మంచినీళ్లు తెప్పించారు.

"ఏ మహిళా సంస్థ అమ్మా మీది? ఈ సంవత్సరం ఎడ్వర్టైజ్‌మెంట్స్ కోటా అయిపోయింది. మా పి.ఆర్.ఓ.ని కలవాల్సింది."

"మేం ఎడ్వర్టైజ్‌మెంట్ కోసం రాలేదు సర్. నా పేరు పావని. వీళ్ళు మాతోటి వ్యవస్థాపకులు. అందరం స్వయంగా యూనిట్స్ నడవుతూ వుంటాము."


"మీదే యూనిట్టమ్మా" ఎంతైనా ఐ.ఏ.ఎస్., ఆయనగదా టీచరుగారిని అడిగాడు!

నాకయితే గుండె డెక్కు పట్టేసి నట్లయి పోయింది. ఇంకేముంది! అంతా అయిపోయింది.

ఆవిడ మొదలు పెట్టింది. "పౌల్ట్రీ ఫీడు చేస్తామండీ. మియాపూరు దగ్గర వుంది. మాకు అప్పేం లేదు. సొంత డబ్బుతోనే చేస్తున్నాం. పది మంది పని వాళ్ళున్నారండీ పావని గారిదీ మాదీ ఒకే వూరు. ఆవిడని చూసే నాక్కూడా ఏదైనా చెయ్యాలనిపించి నాలుగేళ్ళ క్రితం మొదలుపెట్టానండీ. ఇప్పుడు పాపం ఆవిడకి సాయంగా రమ్మంటే వచ్చానండీ. మాకేమైనా సమస్యలొస్తే ఒకరికొకరు తోడుగా వుంటామండీ!"

"మేం నలుగురం వచ్చామని మీరు మరోలా అనుకోకండి సార్. నిన్న జరిగిన సంఘటనతో నేను చాలా నెర్వస్‌గా అయిపోవడంతో నాకు తోడుగా వీరు వచ్చారు"– అంది పావని.

"చెప్పండి! నేను చేయగల సాయం ఏమన్నావుంటే తప్పక చేస్తా. మీ యూనిట్ పేరేమిటన్నారూ? నిన్న ఏమిటి జరిగింది?"




"మాది 'ఉషా పాకేజీస్' సర్! '89లో మీ కార్పొరేషన్ వాళ్లు నాకు మెషినరీకి 19 లక్షలు అప్పిచ్చారు. నేను నాలుగు లక్షలు మార్జిను కట్టి, ఒకటిన్నర ఎకరం నేల 3000 అడుగుల షెడ్డు కొలేటరల్‌గా ఇచ్చాను. మాది చర్లపల్లిలో వుంది సార్! నిన్న ఉదయం మీ ఆఫీసు నుంచి కొందరు ఆఫీషియల్సు వచ్చి పనిచేస్తున్న ఇరవై మంది వర్కర్లని బయటకి పంపి యూనిట్ తాళాలేసేశారు సర్! ఈ నెలాఖరులోగా రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్ కడతామని చెప్పినా కూడా వినిపించుకోలేదు. పైగా ఈ వారం డిస్పాచ్ చెయ్యాల్సిన స్టాకు కూడా లోపలుండి పోయింది. దాని విలువే 1.5 లక్షలుంటుంది." పావనికి నోట మాట కూడా సరిగ్గా రావట్లేదు. దుఃఖం, ఆవేశం నిస్సహాయతా అన్నీ కలగలిపి ఒక ఆడకూతురు మాట్లాడుతుంటే పాట కచేరి లా వుండదు కదా!

తన కంఠ స్వరం విని ఆయన కూడా కొంచెం ఇబ్బందిగా ఫీలయ్యారు. ఇంటర్‌కమ్‌లో చెప్పారు. "దినకర్! ఉషా పాకేజిస్ ఫైలుతో ఒకసారి వస్తారా?"

రెండు నిమిషాల్లో అప్పడే పన్నెండయిందా అన్నంత కరకర లాడుతూ దినకరుడు ప్రత్యక్షమయ్యాడు. ఆ ఫైలు ఎం.డి. గారి ముందు పెట్టి చాలా చిన్న స్వరంతో చెప్పాడు.

"మొన్న కమిటీ యాక్షను తీసుకునేందుకు ఎప్రూవ్ చేసింది సర్!"

"వీరికి నోటీసు కానీ, లెటర్ గానీ పంపారా?"

"రెండు నోటీసులు ఇష్యూ చేశాం సర్!"

ఇంతలోకే తన దస్త్రంలోంచి పెద్ద ఉత్తరం తీసింది పావని. "మా కొక్కటే లెటరు వచ్చింది సార్. ఇందులో మా రిప్లై వుంది. ఈ నెలాఖరులోగా రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్ అంటే 80 వేలు కడతామని రాశాం సర్. ఇప్పుడు డిస్పాచ్‌కి రెడీగా వున్న సరుక్కి డిస్ట్రిబ్యూటరు 80 వేలిచ్చి పట్టుకెడతానన్నారు. మేం ఆ మొత్తం కడదామని అనుకుని రాశాం సర్. ఎంత చెప్పినా వినిపించు కోకుండా లాక్ చేసేశారు సర్! నడిచే నడిచే యూనిట్ లాక్ చేస్తే మీ బాకీ ఎలా తీర్చగలం సర్!"

దినకర్ అందుకున్నాడు "ఈవిడ ఎప్పటి కప్పుడు కడతాననడమే గానీ పెద్దగా కట్టిందేమీ లేదు సార్."

"మొన్ననేగా నలభై వేలు కట్టాం!"

"అయిదు లక్షల అరవై వేలుకి 40 వేలు కట్టారట! చూడండి సార్!"

"సర్! అందులో మూడు లక్షల నలభై వేలు ఇంటరెస్టు కాంపొనెంటే గదా"

"అంటే మీరు ఈ మధ్య పేమెంటు ఏం చెయ్యలేదా?"

"లేదు సర్! ఎప్పుడూ వీళ్ళ పార్టనర్స్ గొడవలు..."

"దినకర్! ఆమెని చెప్పనివ్వండి."

ఈ ఐ.ఏ.ఎస్., ఆఫీసరెవరో తప్ప బుట్టి నట్లున్నారు. ఇంత పురాతనంగా అంటే నేత చీరలు, ముడులతో వున్న నడి వయసు దాటిన మమ్మల్ని కూచోమని మర్యాద చేయడమే కాకుండా మేం చెప్పేది వినే సాహసం కూడా చేస్తున్నారు!

పావని మొదలు పెట్టింది. "89లో మన రాష్ట్రంలో నేనే ఈ ప్రొడక్టు మొదటి సారిగా

## విసుక్కొంటున్న టబూ

విష్వ లేకుండానే పొగని పుట్టించ గలిగే సమర్థులున్న సినిమా పరిశ్రమలో పుకార్లకి లోటే లేదు. అందుకే జె.పి.దత్తా 'రిఫ్యూజీ' సినిమా నుంచి టబూని తప్పించడం వెనుక చాలా కథలు వెలుగులోకి వచ్చాయి. దాంతో ఆ విషయం కదిపిన ప్రతి వాళ్లమీదా విరుచుకు పడుతోంది టబూ. ఆ క్యారెక్టర్ నాకు సరిపడదని దత్తా నన్ను పిలిచి మర్యాదగా చెప్పి ఒప్పించాకే నేను బయటకు వచ్చాను. అంతేకాని ఆయనను తృప్తి పరచక పోవడం వల్లే ఆ సినిమా నుంచి నన్ను తీసేశారన్న వార్తలు శుద్ధ అబద్ధమని విసుక్కుంటోంది.

## ఇంద్రజ కసి

'యమలీల' లాంటి సూపర్ హిట్ సినిమాతో తెలుగు పరిశ్రమలో ప్రవేశించి చాలానే సినిమాలు చేసినా నెంబర్ వన్‌గా ఎదగ లేకపోయిన ఇంద్రజలో ఎలాగైనా తెలుగులో తనని తాను నిరూపించుకోవాలనే కసి పెరిగిందట. తెలుగులో అయితే నన్ను చిన్నహీరోల పక్కన బుక్ చేస్తున్నారు కానీ, మళయాల సూపర్ స్టార్ మోహన్ లాల్, ముమ్మటిలు నటించిన 'ఉస్తాద్,' 'మేహం' లాంటి సినిమాలలో నేనే హీరోయిన్‌ని తెలుసా? అంటోంది.



పెట్టాను. మీరు లోనిచ్చిన ఆర్నెల్లల్లో బిల్డింగు పూర్తి చేసి మెషినరీ కూడా ఎరక్టు చేశాం. కానీ పవరు కనెక్షను వచ్చే సరికి ఒక సంవత్సరం పట్టింది. అప్పట్లో ప్రోడక్టుకి మంచి డిమాం డుంది. ధర కూడా బాగుండేది. మంచి డిస్ట్రిబ్యూటరు ఉండేవారు. ఈ ప్రోడక్టు చేసే మిషనుకి వున్న గిరాకీ చూసి సగం కెపాసిటీతో పనిచేసే మిషను 8 లక్షలకి ఆ కంపెనీవాడు తయారు చేశాడు. మీరు, మిగతా బాంకులు కలిపి ఇంకో 12 మందికి లోన్లు శాంక్షను చేశారు. దాంతో అప్పటి వరకు ఒక్కొక్కటి రూపాయి అమ్ముతున్న ట్రే అరవై పైసలకి పడిపోయింది.

అప్పటికి మేం వడ్డీతోబాటు నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్ కూడా కట్టాం. ధరలు తగ్గి చాలా కన్‌ఫ్యూజనులో ఉన్నప్పుడు మా పార్టనర్ 20 పైసల వాటా ఆయన డైరక్టరుగా రిజైన్ చేసి మీకు తన గారంటీ విత్ డ్రా చేసుకుంటున్నానని రాశారు. ఇది కేవలం మా కుటుంబంలో కలహాల వల్ల జరిగింది. అప్పుడు కూడా వెంటనే మీ ఆఫీసు వాళ్ళు వచ్చి మా యూనిట్ లాక్ చేసేశారు. షుమారుగా నడుస్తున్న యూనిట్టు తాళం పడటంతో డిస్ట్రిబ్యూటరు ఇంకొకళ్ళతో ఎగ్రిమెంటు కుదుర్చుకుని మమ్మల్ని డిపాజిట్టు వాపసు ఇవ్వమని అడిగి తీసేసుకున్నాడు."

"ఇది ఎప్పుడు జరిగింది?"

"92 లోనండీ. అప్పుడు మా ఊళ్ళో పొలం అమ్మి రెండు లక్షలు కట్టి ఒక స్థలం 600 గజాలు సెక్యూరిటీ ఇచ్చి యూనిట్ తెరిపించాం సర్."

"ఆ తర్వాత ఏ మాత్రం కట్టారు?"

"యూనిట్ అయితే మా చేతికి వచ్చిందిగానీ డిస్ట్రిబ్యూటరు తప్పుకోవడంతో బిజినెస్ బాగా దెబ్బతింది సార్. ఎలక్ట్రిసిటీ బోర్డుకి మినిమమ్ బిల్ ఏడాదికి 1,20,000 కడితే గాని రీ కనెక్షను ఇవ్వలేదు. ఈ లోపల కాయితం ధర, ట్రేల ధర ఇంకా తగ్గి 55 పైసలయింది. అందువల్ల ఈ మూడు నాలుగేళ్ళలో కొద్దిగా కట్టాంగానీ చెప్పిన ప్రకారం కట్టలేక పోయాం సర్!"

"ఇప్పుడు నేను చేయగల సాయం ఏముంటుదమ్మా! కమిటీ ఇవన్నీ ఆలోచించే నిర్ణయం తీసుకుంది కదా! తెరిచినా మీరు ఎలా ప్రొడక్షను చేస్తారు? ఇంత ఎమౌంట్స్ ఎలా కడతారు?"

ఇంతలోకి కామేశ్వరిగారి బుర్ర పనిచేసినట్లుంది. "ఈ పీరియడంతా సిక్ యూనిట్‌గా పరిగణించి వడ్డీ కాంపౌండింగు చేయకుండా మళ్ళీ అంతా రీ షెడ్యూలు చేయవచ్చు కదండీ! ఆవిడ పరిధిలో లేని పరిస్థితుల వల్ల యూనిట్ సిక్ అయితే ఏం చేస్తారు. తన ప్రయత్నలోపం ఏం లేదు కదా. పైగా వున్న ఆస్తులన్నీ ఈ యూనిట్‌కే పెట్టారు కదా!"

నేను కూడా వంత పాడా. "అమ్మాలన్నా ఆక్షన్ చేయాలన్నా కూడా నడిచే యూనిట్టయితేనే మంచిది కదా సార్. లాక్ చేస్తే అన్నీ పాడయి పోతాయి గదా. ఈ లోపున ఆవిడని పని చేసుకోనిస్తే కొంత కడుతూ ఉంటారు. మీకు సరయిన పార్టీ దొరికితే హాండోవరు చేస్తానని రాసిస్తారు."

పాపం ఆయన ఆలోచనలో పడ్డారు. కానీ నక్షత్రకులు లేందే పురాణాలెక్కడ మంచి వస్తాయి? దినకరుడందుకున్నాడు. "ఏ పేమెంటు లేకుండా యూనిట్ తెరవడం కష్టం సార్. ముందు వాళ్ళని 2 లక్షలు కట్టమనండి సార్!"

"లక్షలు కట్టాలంటే కష్టం సార్! పైగా వర్కింగు కాపిటల్‌కే ఇంకో ఏభై వేలు కావాల్సి వస్తాయి."

"రెండు లక్షలయినా కట్టలేని వాళ్లు యూనిట్టెలా నడుపుతారమ్మా!" ఇంక దినకర్‌తో మాట్లాడటం మొదలు పెట్టారు.

"వీరికి ఇంకో లెటర్ ఇష్యూ చేయండి. ఈ మీటింగు రిఫర్ చేస్తూ. రెండు లక్షలు 10 రోజుల లోగా కడితే రీ కన్సిడరు చేస్తామని." వెంటనే బెల్లు కొట్టారు. చివరి నమస్కారం పెట్టి బయట పడ్డాం.

కొన్ని యుగాలు ఆయనతో మాట్లాడి నట్లనిపించింది. తీరా బయటకొచ్చి టైము చూస్తే ఐదు నిముషాలు తక్కువ పదకొండు. ఇప్పట్నించీ వెళ్ళి పోయి ఏం చేస్తాం. ఇంకోసారి దినకరుడినే కదువుదామని వెళ్ళాం. టీ తాగ డానికని వెళ్ళిన పెద్దమనిషి 11.30 గంటలకి వచ్చాడు.

"ఏం మేడమ్! నేను మీకు మొన్ననే చెప్పాను కదా! ఎవరి దగ్గర కెళ్ళినా పనవదని. నేనప్పుడు మంచి పార్టీని మీకు పంపిస్తే మాట్లాడకుండా తరిమేశారు. ఇప్పుడు నా చేతిలో కూడా ఏం లేదు."

"ఏం పార్టీ సార్! ముప్ఫయ్ లక్షలు చేసే యూనిట్‌కి మీకు 8 కడతానన్నాడు. నాకు ఒక లక్ష ఇస్తానన్నాడు. మిగిలిన దెక్కడనుంచి వస్తుంది? మళ్ళీ మా మీదకి ఆర్.ఆర్. ఆక్ట్‌తో వస్తారు కదా!"

"ఇంక మీకు వేరే ఆస్తులేమీ లేనపుడు భయం దేనికి? ఆ ప్రొడక్టుకి కాంపిటేషన్ ఎక్కువై పోయింది. ధర తక్కువయి పోయిందని మీరే అంటున్నారు కదా! తెలిసి తెలిసీ ఎవరొస్తారు?"

"ఉత్త ల్యాండు, బిల్డింగే 25 లక్షలు చేస్తుంది. నా సొంత డబ్బే 10 లక్షలు పెట్టాను. దేనికైనా న్యాయం ఉండాలి కదా!"

"మరి మీ ఇష్టం. రేపు లెటరు పంపిస్తాను."

నే వెళ్ళింది చోద్యం చూడ్డానికి కాదు కదా! "పోనెండి సార్! మీ పరిధిలో లేని విషయాలకి మీరు మాత్రం ఏం చేస్తారు? సోమవారం నాడు మా అసోసియేషన్ మీటింగుకి సిం.ఎం.గారు వస్తున్నారు, మా సమస్యలు విని పరిష్కరించడానికి. వారికి విన్నవించుకుంటాం. మాకేమైనా సాయం చేసి మా

యూనిట్ తెరిపిస్తారేమో. మేమేమీ చార్మినారు మాకు రాసిమ్మని అడగట్లేదుగా. మా యూనిట్లో పని చేసుకో నిమ్మంటున్నాం. ఆయన తన వల్ల కాదంటే శత కోటి దరిద్రాలకి అనంత కోటి ఉపాయాలుండనే వున్నాయి! కానీ మీరు మాకు ఇన్ని సంవత్సరాలుగా తెలిసిన వారవడం వల్ల మిమ్మల్ని అడుగుతున్నాం. సాయం చేస్తే మీ రుణం ఉంచుకోం."

"సి.ఎం.గారు నిజంగా మీ అసోసియేషన్‌కి వస్తున్నారా? ఆయనకంత తీరుబడెక్కడ?"

"ఎందుకు రారు. మేం ఎవ్వడు పిల్చినా ఆయన కాదనరు, మేం అడిగే దాంట్లో రీజను ఆయనకి అర్థం అవుతుందనే నమ్మకం మాకుంది. ఇండస్ట్రీలు పెట్టమనగానే అయిపోదుకదా! మరి మాకు కష్ట మొచ్చినవుడు అదుకోవడానికి కాకపోతే మీరంతా ఎందుకు? రేవు మళ్ళీ మీ దగ్గిర ఇంకో పది మంది అప్పకి రావాలంటే మేం సరి అయిన ఉదాహరణలవాలి కదా! పని చేసి అప్ప తీరుస్తామంటున్నాంగానీ బాకీ ఎగ్గొట్టి పారిపోవడం లేదు కదా." చెప్పేదేదో చెప్పేసి సెలవు తీసుకుని బయట పడ్డాం.

"ధైర్యంగా ఉండండి. సోమవారం నాటికి రిప్రజెంటేషను రాసి అందరం సంతకాలు పెట్టి ఇద్దాం. ఇప్పట్నుంచీ డీలా పడకండి. "– ఆవిడకి ధైర్యం చెప్పి అందరం కాచిగూడాలో పెళ్ళి భోజనాల టైముకి చేరుకున్నాం. భోజనాలు చేస్తూ అడిగా.

"టీచరు గారూ! మీరు భలేగా చెప్పారే. నాకెంత కంగారు వేసిందో? మిమ్మల్నెందుకడిగారో అని."

"ఎందుకమ్మా కంగారు! నిజంగానే మా మేనల్లుడి పౌల్ట్రీ ఫీడు యూనిట్లో నాకు పావలా వాటా వుంది. శని ఆదివారాలు అక్కడే పనిచేస్తా– ట్యూషన్లుండవు గదాని. నేనేం లేనిది చెప్పలేదు. అసలు నాకింట్రస్టు ఉండబట్టే కామేశ్వరి గారడగగానే వచ్చా."

ఈసారి ఆశ్చర్యపడటం నా వంతయింది. ఎవరిళ్ళ దగ్గర వాళ్ళని దించి ఫ్యాక్టరీ చేరుకునేటప్పటికి రెండయింది. ఈయన అప్పటికే భోజనం చేసి ఏదో చదువుకుంటున్నారు.

"అయ్యో అంతా తినేశా నీకుంచడం మర్చిపోయి."

"మీరేం మర్చిపోలేదు. మీ కొక్కరికే పంపారు అమ్మ. ఇంతకీ ఏం చెప్పారు మీతో!"

"పెళ్ళిళ్ళ కెళ్ళదుట. పావనితో కలిసి ఏదో మీటింగుకి వెళ్ళిందని చెప్పారు. నాతో చెప్పదన్నావన్నారు. ఇంతకీ ఏమన్నారు ఎం.డి.గారు? వర్కింగవర్సులో ఊరికే పెళ్ళిళ్ళనీ పేరంటాలనీ తిరిగితే చిరాకొస్తుందిగానీ ఎవరికయినా ఉపయోగించే పనులు చేస్తే ఎవరు కాదంటారు?"

"గొప్పే! పొద్దున్నే నాకెంత విసుగొచ్చిందో! ఎం.డి.గారు మర్యాదగానే విన్నారు. కానీ పనయేటట్లు లేదు. చెప్పడం అయితే గట్టిగానే చెప్పా. ఇంక సి.ఎం.గారికి రిప్రజెంటేషనిద్దామనుకున్నాం."

చింకి చేటంత మొహం చేసుకుని శనివారం పన్నెండయే సరికి మా యూనిట్ కొచ్చింది పావని చేతిలో రెపరెప లాడుతున్న కాయితంతో.

"పొద్దున్న దినకర్‌గారు ఫోన్ చేసి రమ్మంటే ఆఫీసుకెళ్ళా! వారం రోజుల్లో 50 వేలు కడితే యూనిట్ తెరుస్తారుట. ఆరునెలల్లో రెగ్యులరైజ్ చేయమని ఉత్తరం ఇచ్చారు. ఇదుగో! మీకు ఎలా థాంక్స్ చెప్పకోవాలో."– తనకి సంతోషంతో కళ్ళనిండా నీళ్ళే!

"అవి చాల్లే. మళ్ళీ ఈ పరిస్థితి రానీయకు మరి!" ◇


**The Pioneers of Pilgrim & Picnic Tours in India have their regular tours for all destinations ex-Delhi**

**Panicker's Travel (REGD.)**

**RECOGNISED BY GOVT. OF INDIA DEPARTMENT OF TOURISM**

Head Office : Gurudwara Road, Karol Bagh, New Delhi-110005
Phone : 5727749, 5723125, 5723395, 5786074, 5785019
Cable : ARRANGETUR. Post Box No. 2616, Fax: 5753247, Internet : http//www.panickers.com

Branch Offices : 2nd Floor "PRINCE PLAZA", 46, Panthian Road, Egmore, CHENNAI- 600008
A.G. 3. Brigade Magestic, 1st Main (Kalidassa) Road, Gandhinagar, BANGALORE-560009
Chennai, Ph.: 8553010, 8552028, Fax : 8551123, Bangalore, Ph.: 2257787, 2280653

TOUR NO. 1. **DELHI-NEW DELHI** Daily 9.00 AM to 6.00 PM
TOUR NO. 2. **TAJMAHAL-AGRA-MATHURA** Dep. Daily 6 AM. Ret. 10 PM Same Day.
TOUR NO. 3. **HARIDWAR-RISHIKESH** Dep. 9 PM. Daily Ret. 8 PM Next Day
TOUR NO. 4. **MUSSOORIE-HARIDWAR-RISHIKESH** Dep. Tuesday & Friday 9 PM Ret. Thursday & Sunday 9 PM
TOUR NO. 5. **JAIPUR-AGRA-FATEHPUR SIKRI-MATHURA** Dep. every Monday & Friday 9 PM Ret. Wednesday & Sunday 9 PM
TOUR NO. 6. **JAIPUR (FULL SIGHT SEEING)** Dep. Wednesday & Saturday 9 PM. Ret. Thursday & Sunday 8 PM.

Special Tours

**SHREE BADRINATH-KEDARNATH (With Food) 10 Day's Tour Dep.** every Friday 9 PM Ret. next Friday 5 AM
**YAMNOTRI-GANGOTRI-KEDARNATH-BADRINATH**
12 Day's tour Dep. Every Second Friday
**SHIMLA-KULLU-MANALI** Dep. Every Friday 6 PM. Ret. Thursday 8 PM
**SHIMLA-CHANDIGARH-KUFRI** Dep. Every Thursday 9 PM. Ret Sunday 9 PM.
**KASHMIR - SRINAGAR - GULMARG - PAHALGAM**
Dep. Every Friday 3.30 PM. Ret. next Friday 5.0 AM

*HOTEL ACCOMMODATION & RETURN RAIL, AIR RESERVATION CAN BE ARRANGED. SEND BOOKING & ENQUIRIES DIRECTLY*